

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,13 జనవరి 2026

8 పేజీలు


## కాకినాడ 'లిక్కర్ కోట'పై

# కలెక్టర్ సీరియస్


సూర్య
11 Jan 2026 - Page 1
కాకినాడ స్మార్ట్ సిటీలో నిబంధనలకు తూట్లు
ప్రాణ సంకటంగా మారిన
'లిక్కర్ కోట'!
సూర్య బ్యూరో అందించిన సంచలన కథనాలు

## అధికారుల గుండెల్లో వణుకు!







- ఒకే డోర్ నంబర్.. వంద అక్రమాలు
- స్వర్ణ ప్యాలెస్ పునరావృతమయ్యే ప్రమాదం!
- సూర్య సంచలన కథనాలతో కదిలిన యంత్రాంగం..
- ఎక్సైజ్, మున్సిపల్, ఫైర్‌లోని కొందరు అధికారుల 'మామూళ్లు' బట్టబయలు

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో : ప్రశాంత కాకినాడను ప్రమాదపుటంచుల్లోకి నెట్టేలా 'లిక్కర్ కోట'పురుడుపోసుకుంటోంది.స్మార్ట్‌సిటీ గుండె కాయ లాంటిప్రాంతంలో,స్మగ్లింగ్‌మాఫియాను తల పించేలా సాగుతున్న ఈదారుణాలపై సోమవారం జరిగిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'లో ఒక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చేసిన ఫిర్యాదు సంచలనం సృష్టించింది.

తరువాయి 2లో..


సూర్య
11 Jan 2026 - Page 1
అవినీతి 'మత్తు'లో
లిక్కర్ కోట..!
సూర్య బ్యూరో అందించిన సంచలన కథనాలు

## కోలాహలంగా డ్రాగన్ పడవల పోటీలు

- కోనసీమ వైభవం విశ్వవ్యాప్తం
- జెండా ఊపి పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు







ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : డ్రాగన్ పడవల పోటీలతో కోనసీమ వైభవం విశ్వవ్యాప్తం కానున్నదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం ఉత్సవం సంక్రాంతి సంబరాలు లో భాగంగా రెండవరోజు సోమవారం డ్రాగన్ పడవల పోటీలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీఓ శ్రీకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో, ప్రేక్షకుల కోలాహలం మధ్య పడవల పోటీలు ఉత్సాహంగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ కేరళలో సాంప్రదాయకంగా జరిగే పడవలపోటీలు మన కోనసీమలో సైతం నిర్వహించుకోవడం ద్వారా సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో కేరళ తరహాలోఈప్రాంతంపర్యాటకంగాఅభివృద్ధి చెందుతుందని అన్నారు.ఆత్రేయపురం ఉత్సవం సంక్రాంతి సంబరాల్లో భాగంగా సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ డ్రాగన్ పడవల పోటీలను సోమవారం అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు,

తరువాయి 2లో..




ఈవెంట్‌లో మాట్లాడుతున్న కార్మికశాఖ మంత్రి సుభాష్

## ప్రజా పక్షపాతి..సమస్యల పాలిట సింహస్వప్నం

కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ 'రాజముద్ర'!
బాధితుడి కన్నీరు తుడవడమే లక్ష్యం..
'అవుట్ ఆఫ్ ది బాక్స్' ఆలోచనలతో సత్వర న్యాయం!





కాకినాడ,మేజర్‌న్యూస్‌క్రైం : జిల్లా ఎస్పీ కార్యాలయం ఒక సామాన్యుడి ఆశల నిలయం. ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ ఇచ్చే ఆదేశం ఒక బాధితుడికి కొండంత అండ. చట్టం అంటే కేవలం శిక్షించడం మాత్రమే కాదు, బాధితుడికిన్యాయంచేయడమే పరమా వధి అని నిరూపిస్తున్నారు కాకినాడ జిల్లాఎస్పీ జి.బిందుమాధవ్ ఐపీఎస్.కేవలం ఫైళ్లకు పరిమితం కాకుండా, బాధితుల గుండె చప్పుడు వినే అధికారిగా ఆయన జిల్లా ప్రజల మనసుల్లో చెరగని 'రాజముద్ర' వేసుకున్నారు.

**బాధితుడి చెంతకు పోలీసు యంత్రాంగం..**సోమవారం జిల్లాపోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కేవలం ఒక తూతూ మంత్రపు కార్యక్రమంలా సాగలేదు.

తరువాయి 2లో..

# కోలాహలంగా డ్రాగన్ పడవల పోటీలు

**మొదటిపేజి తరువాయి**

ఆముదా చైర్మన్ సోంబాబు, తెదేపా నాయకుడు మెట్ల రమణబాబు తిలకించారు. ఎమ్మెల్యే బండారు వారికి పడవల పోటీ విశేషాలను వివరించారు. కేరళ తరహాలో జరుగుతున్న పడవల పోటీలను చూసి వారంతా ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.

డ్రాగన్ పడవ ఈతల పోటీల్లో పలు జట్లు రెండవ రోజు పోటీల్లో పాల్గొన్నాయి. కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర తదితర రాష్ట్రాలనుంచి పలు జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. వీటిలో సెమిఫైనల్‌కు చేరిన జట్లును నిర్వహకులు ప్రకటించారు. ఉచ్చిలి నుండి తాడిపూడి వరకునిర్వహించిన1000మీటర్లు పడవలపోటీలో22టీమ్‌లు పాల్గొన్నాయి. వాటిలో ఆరు టీమ్‌లు సెమీఫైనల్‌కు చేరుకున్నాయి. బండారు జట్టు, కోనసీమ జట్టు, పల్నాడు జట్టు, కర్నూలు జట్టు ఎర్రకాలువ జట్టు, కేరళ ఆలెప్పీ జట్టు సెమి ఫైనల్స్ కు చేరుకున్నాయి.

పోటీలు తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పలువురు తరలిరావడంతో లోల్ల లాకుల నుంచి ఆత్రేయపురం వరకు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. పోలీసు యంత్రాంగం, ప్రైవేట్ సెక్యూరిటీ ట్రాఫిక్ క్రమబద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, మండల టిడిపి అధ్యక్షులు కూసం పూడి రామకృష్ణంరాజు, సొసైటీ అధ్యక్షులు ముదునూరి రాంబద్ర రాజు, మండల తెలుగు యువత అధ్యక్షులు వెచ్చ అనిల్, ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్.వెంకట్ రామన్, తాసిల్దార్ శ్రీరామచంద్రమూర్తి, కూటమి నాయకులు ముల్లపూడి భాస్కరరావు, పీఎస్‌రాజు, జోజవరపు హరిబాబు, నరాల శెట్టి వెంకన్న, తోటకూర సుబ్బరాజు,కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయం : ఎస్ఐ రాజారెడ్డి



**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు శ్రీ మండవ రామిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో వారి కుమారుడు మండల శ్యాంసుందర్ రెడ్డి సహకారంతో వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ ,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆటల పోటీలను నిర్వహించడం అభినందనీయమని ఎస్ఐ రాజారెడ్డి అన్నారు. గత నాలుగు రోజులుగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండవ రామిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో యువత కోసం నిర్వహిస్తున్న క్రికెట్, వాలీబాల్, షటిల్, కబడ్డీ, మహిళల కోసం ముగ్గులు, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్ ఆటల పోటీలు సోమవారంతో ముగిసాయి. ముగింపు సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ యర్నం సాయికిరణ్ అధ్యక్షతన జరిగిన బహుమతులు ప్రదానోత్సవం సభలోఎస్.ఐ రాజారెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు మోడియం నాగమణి మాట్లాడుతూ సంక్రాంతి పండగను పురస్కరించుకొని యువతి యువకులు కోడిపందాలు జూదం వంటి అసాంఘిక కార్యకలాపాల వైపు వెళ్లకుండా ఉండేందుకు క్రీడ పోటీలు నిర్వహించాడం అభినందనీయం అన్నారు. అనంతరం మండలంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి మండల మొదటి ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులు కే. తరుణ్ అన్వేష్‌రాజ్ లకు నగదు ప్రోత్సాహాన్ని అందించారు.ముగ్గుల పోటీలో మొదటి బహుమతి మేఘనకు, ద్వితీయ బహుమతి సాయితేజకు, వాలీబాల్ మొదటి బహుమతి ఆసుపాక,ద్వితీయ బహుమతి మద్దిగట్ల షటిల్, మొదటి బహుమతి కుక్కునూరు,ద్వితీయ బహుమతి వేలేరుపాడు కబడ్డీ మొదటి బహుమతి మాధవరం, ద్వితీయ బహుమతి బంజరగూడెం క్రికెట్, మొదటి బహుమతి షాకిర్ కుక్కునూరు,ద్వితీయ బహుమతి మోహిద్దీన్ కుక్కునూరు,గిరిజన రేల డ్యాన్స్,ముగ్గులు, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్ తదితర పోటీలలో గెలుపొందిన విజేతలకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు, జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్,ములిశెట్టి జయంత్ డివైఎఫ్ఐ నాయకులు పూలదాస్ రమేష్,గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు కాక ఆనంద్, సిఐటియు సీనియర్ నాయకులు మహబూబ్ పాషా,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మేడిపల్లి బాబు,శ్లోక స్కూల్ యాజమాన్య సుజాత,న్యాయవాది సత్యవాణి, కోకో కంపిని ఉద్యోగి ప్రదీప్ బహుమతులు, నగదు అందించారు.

# గుర్వాయిగూడెం సొసైటీలో రూ.1 కోటి వరకు ఎరువుల అమ్మకాలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మండలంలోని గుర్వాయిగూడెంలో శ్రీ మద్ది ఆంజనేయ ప్రాథమిక వ్యవ సాయ పరపతి సంఘం 20 25 ఏప్రిల్ నుండి 2026 వరకు ఎరువుల అమ్మకం రూ.1కోటి దాటిన సంద ర్భంగా సోమవారం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వ హించుకున్నారు. సొసైటీ 2026 క్యాలెండర్ జనసేన సీనియర్ నాయకులు, డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పారేపల్లి మణి బాబు,సభ్యులు ఉండవల్లి కేశవరావు,యడ్ల తేజస్వరరావు, సెక్రటరీ లక్ష్మీ హరిప్రసాద్,సేల్స్ ఉమెన్ యమునా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మణి బాబు మాట్లాడుతూ ఉన్నతాధికారులు, రైతులు,సొసైటీ ఉద్యోగుల సహకారంతో ఈ సొసైటీని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# ప్రజా పక్షపాతి..సమస్యల పాలిట సింహస్వప్నం

**మొదటిపేజి తరువాయి**

ఎస్పీ నేరు గా బాధితులతో ముఖాముఖి మాట్లాడి,వారి సమస్యల్లోని లోతు పాతులను పరిశీలించారు.16 ఫిర్యాదుల్లో భూ తగాదాలు (6),కుటుంబకలహాలు (1) సహా ఇతర పౌర సమస్యలపై ఆయన స్పందించిన తీరు అభినందనీయం.

**7 రోజులే డెడ్ లైన్.. పరిష్కారం పక్కా!**

సాధారణంగా పోలీస్‌స్టేషన్ల చుట్టూ నెలలతరబడితిరిగినా పరిష్కారం దొరకని పరిస్థితులకు ఎస్పీ బిందు మాధవ్ స్వస్తి పలికారు.“ఫిర్యాదు అందిన 7 రోజుల్లోపు విచారణ పూర్తి కావాలి. బాధితుడికి న్యాయం జరిగిన వివరాలు నేరుగా జిల్లా కార్యాలయానికి నివేదించాలి” అని ఆయన అధికారులకు జారీ చేసిన అల్టిమేటం, ఆయన పనితీరులోని చిత్తశుద్ధికి అద్దం పడుతోంది. చట్టబద్ధమైన చర్యలు తీసుకోవడంలో ఎంత కఠినంగా ఉంటారో, సమస్యను పరిష్కరించడంలో అంతటి మానవత్వాన్ని ఆయన ప్రదర్శిస్తున్నారు.

**‘అవుట్ ఆఫ్ ది బాక్స్’.. వినూత్న శైలి**

కేవలం సెక్షన్ల ప్రకారం వెళ్లడమే కాకుండా, క్షేత్రస్థాయిలో అసలు వాస్తవాలేమిటో తెలుసుకోవడంలో ఎస్పీ బిందు మాధవ్ ‘అవుట్ ఆఫ్ ది బాక్స్’ ఆలోచిస్తున్నారు. అక్షర సత్యాన్ని అన్వేషించే క్రమంలో ఆయన అనుసరిస్తున్న వ్యూహాలు పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని రెట్టింపు చేస్తున్నాయి. “ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే మా ప్రథమ కర్తవ్యం” అని ఆయన చెబుతున్న మాటలు జిల్లా పోలీసు యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తున్నాయి.

**వెరసి.. ఒక సంచలనం!**

ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ లేని పోరాటం చేస్తూ, కాకినాడ జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటమే కాకుండా, సామాన్యుడికి పోలీసు వ్యవస్థను చేరువ చేయడంలో ఎస్పీ బిందు మాధవ్ సంచలనం సృష్టిస్తున్నారు. అందుకే ఆయన పేరు వింటేనే బాధితుడికి భరోసా.. అక్రమార్కులకు వణుకు!

# కాకినాడ ‘లిక్కర్ కోట’పై కలెక్టర్ సీరియస్

**మొదటిపేజి తరువాయి**

ముఖ్యంగా ఈ అక్రమ కట్టడం మరియు బార్ లైసెన్స్ ప్రక్రియపై నమోదైన గ్రీవెన్స్ ఫిర్యాదు నంబర్లు కెకెడి 20260121125543, కెకెడి 202601125401 మరియు పిజిఆర్ఎస్ నంబర్లు 283, 313, 314 ఇప్పుడు జిల్లా యంత్రాంగంలో హాట్ టాపిక్‌గా మారాయి. దీనిపై తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ భరత్ గారు, ముగ్గురు అధికారులతో నివేదిక కోరడం ఇప్పుడు అవినీతి అధికారుల వెన్నులో వణుకు పుట్టిస్తోంది.

**కలెక్టర్ ఆగ్రహం.. నివేదికకు ఆదేశం**

సోమవారం గ్రీవెన్స్‌లో అందిన ఫిర్యాదులపై కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. కేవలం కాసుల కక్కుర్తితో నిబంధనలను తుంగలో తొక్కిన ఎక్సైజ్, మున్సిపల్ మరియు ఫైర్ సర్వీస్ అధికారుల తీరుపై ఆయన ఆవేశం వ్యక్తం చేసినట్లు సమాచారం. వెంటనే ఈ మూడు శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయి విచారణ జరిపి, సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఏ మాత్రం అక్రమం జరిగినా బాధ్యులైన అధికారులను విధులనుంచి తొలగించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.

**ఒకే డోర్ నంబర్.. మాయాజాలం ఇదే!**

డోర్ నంబర్ 13-1-57/1.ఈ నంబర్ ఇప్పుడు కాకినాడలో చర్చనీయాంశమైంది.అక్రమార్కులు అత్యంత తెలివిగా ఒకే హద్దులు, ఒకే పత్రాలను చూపిస్తూఅంచలంచెలుగా అక్రమ సామ్రాజ్యాన్ని నిర్మిస్తున్నారు

- గ్రౌండ్ ఫ్లోర్: వాకింగ్ మాల్ పేరుతో అనుమతులు పొందారు
- 1,2 అంతస్తులు:అవే పత్రాలు చూపిస్తూ బార్‌లైసెన్స్‌కు దరఖాస్తు చేశారు
- 4వ అంతస్తులో స్కై రూఫ్ బార్‌కి ఎటువంటి ప్లాన్ కేఎంసి టౌన్ ప్లానింగ్ అధికారుల మంజూరు లేకపోయినా, స్కై రూఫ్ బార్ పేరుతో అక్రమ నిర్మాణం పూర్తి చేశారు.

**ఎక్సైజ్ ‘ఫిజికల్ వెరిఫికేషన్’ రిపోర్ట్ – అవినీతికి పరాకాష్ట**

బార్ లైసెన్స్ రావాలంటే ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఇచ్చే ఫిజికల్ వెరిఫికేషన్ రిపోర్ట్ కీలకం. కానీ ఇక్కడ అధికారి కళ్లు మూసుకుని రిపోర్ట్ ఇచ్చినట్లు స్పష్టమవుతోంది.

ఏపీ ఎక్సైజ్‌చట్టం 1968లోని సెక్షన్ 36ఈసెక్షన్ ప్రకారం లైసెన్స్ మంజూరు చేసే ముందు భవన భద్రత, ప్లాన్ మరియు నిబంధనలను ఖచ్చితంగా తనిఖీచేయాలి.ఇక్కడఇరుకు మెట్లు, అత్యంత ప్రమాదకరమైన క్లోజ్డ్ మార్గం ఉన్నా ‘అన్నీ బాగున్నాయని’ రిపోర్ట్ ఇవ్వడం నేరపూరితమైన చర్య.

**ఫైర్ ‘నో అబ్జెక్షన్’ ఎన్ఓసి – తూతూ మంత్రం!**

గతంలో విజయవాడలో జరిగిన స్వర్ణ ప్యాలెస్ ఘటనలో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. కాకినాడలోనూ అటువంటి ప్రమాదమే పొంచి ఉంది.

–ఫైర్స్ సేఫ్టీ చట్టంలోని సెక్షన్ 13: భవన వినియోగాన్ని బట్టి ఫైర్ సేఫ్టీ ఉండాలి. మున్సిపల్ శాఖ ఒక అవసరానికి ఎన్ఓసి ఇవ్వగా, అక్కడ బార్ అండ్ రెస్టారెంట్ నడపడం చట్టవిరుద్ధం.

– బార్‌లో వాడే ఆల్కహాల్ అత్యంత దహనశీలమైనది. సరైన ఫైర్ ఎగ్జిట్ లేని ఈ భవనానికి ఫైర్ అధికారులు ఎలా సహకరిస్తున్నారని మేధావులు ప్రశ్నిస్తున్నారు.

**మున్సిపల్ శాఖ : మంత్రి నారాయణ ఆదేశాల ఉల్లంఘన**

మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ ‘బిపిఎస్’ అమల్లోకి వచ్చిన తర్వాత ఎటువంటి అక్రమ కట్టడాలను ఉపేక్షించకూడదని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. కానీ కాకినాడ టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ ‘లిక్కర్ కోట’ నాలుగో అంతస్తు అక్రమ నిర్మాణంపై ఎందుకు మౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

ప్రజా డిమాండ్:వ్యాపార యజమాని లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఇంటీరియర్ పనులు చేయిస్తున్నారంటేనే, అధికారుల హామీ ఉందని అర్థమవుతోంది. కలెక్టర్ భరత్ ఐఎఎస్ విచారణ అధికారిని పంపి, ఆ ఫిజికల్ వెరిఫికేషన్ రిపోర్ట్ కాగితాల మీదఉన్న ఆరిపోర్టును, వాస్తవాలను పరిశీలన చేసి నిబంధనలకు విరుద్ధంగా ఉన్నఈకట్టడాలపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని కాకినాడ ప్రజలు కోరుకుంటున్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

**అమరావతి/జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** చింతలపూడి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలం టూ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సోమవారం రాష్ట్ర సచివాలయ పరిధిలోని సిఆర్.డిఎ కార్యాలయంలోని సిడిఎంఎ సంపత్ కుమార్,డిప్యూటీ సిడిఎంఎ అనురాధ కలిసి విజ్ఞప్తి చేశారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి ఇన్స్ట్రక్టర్ డెవలప్మెంట్ సగంలో నిలిచిపోయిన సచివాలయాలు నిర్మాణం పూర్తి చేయటానికి తగిన నిధులు కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు తాటి అప్పారావు చిట్లూరి ధర్మరాజు,చిట్లూరి గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

# యువతకు దిశానిర్దేశం.. వివేకానంద సందేశం!

- కాకినాడలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం
- నివాళులర్పించిన అలయన్స్ క్లబ్ శరవణ




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** భారతదేశ కీర్తిని దశదిశలా చాటిన మహోన్నత వ్యక్తి, భారత యువత ఆరాధ్యదైవం స్వామి వివేకానంద జయంతి వేడుకలను కాకినాడలో అలయన్స్ క్లబ్ శరవణ ఆధ్వర్యంలో సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రామకృష్ణరావుపేటలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**యువతే దేశ భవిష్యత్తు..** ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు అలై. యాళ్ళ రత్నరావు మాట్లాడుతూ స్వామి వివేకానంద కేవలం ఒక ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదని, కోట్లాది మంది యువతకు స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. ఆయన బోధించిన ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావం నేటితరం యువతకు అత్యవసరమని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో యువత క్రియాశీలక పాత్ర పోషించినప్పుడే వివేకానందుని ఆశయాలు సిద్ధించి, భారతదేశం మళ్ళీ విశ్వగురువుగా నిలుస్తుందని ఆకాంక్షించారు.

**నైతిక విలువల బాటలో..** క్లబ్ వ్యవస్థాపకులు అలై. దిలీప్ కుమార్ సధనాని మాట్లాడుతూ,యువతలో నైతిక విలువలను పెంపొందించడమే లక్ష్యంగా జాతీయ యువజన దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. అంకితభావంతో కూడిన సామాజిక సేవ మార్గంలో యువత పయనించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ వేడుకలో వివేకానందుని విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన వారిలో క్లబ్ ఉపాధ్యక్షులు అలై. యడవిల్లి మురళీధర్, కోశాధికారి అలై. దామిశెట్టి శ్రీనివాస రావు,మాజీ అధ్యక్షులు అలై. సేతు మాధవ రావు,సభ్యులు: అలై. కె. శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు."లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి" అన్న స్వామివారి నినాదం నేటికీ ప్రతి యువకుని గుండెలో ప్రతిధ్వనిస్తూనే ఉంది. అలయన్స్ క్లబ్ శరవణ చేపట్టిన ఈ కార్యక్రమం యువతలో కొత్త ఉత్తేజాన్ని నింపింది.

# కోడిపందాల నిర్వాహకులపై కఠిన చర్యలు

# జిల్లా యంత్రాంగం హెచ్చరిక

- నిర్వహించినా, పాల్గొన్నా క్రిమినల్ కేసులు..
- డ్రోన్లతో నిఘా
- జూద క్రీడలు వద్దు.. సంప్రదాయ క్రీడలు ముద్దు
: డీఆర్వో జె.వెంకట్రావు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో కోడిపందాలు, జూదాల నిర్వహణపై జిల్లా యంత్రాంగం నిషేధం విధించింది. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు కోడిపందాలు నిర్వహించినా, వాటిని ప్రోత్సహించినా చట్టరీత్యా కఠిన శిక్షలు తప్పవని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో అడిషనల్ ఎస్పీ ఎస్. శ్రీనివాసరావుతో కలిసి ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు.చట్టం ఉల్లంఘిస్తే జైలుకే..కోడిపందాలు, జూదాల నిర్వహణ పూర్తిగా నిషిద్ధమని డీఆర్వో పేర్కొన్నారు. ఉల్లంఘించినవారిపై ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ 1974 (సెక్షన్ 10) మరియు జంతు హింస నివారణ చట్టం 1960 (సెక్షన్ 34) కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పందెపు బరులు ఏర్పాటు చేసేందుకు భూమిని ఇచ్చే యజమానులు, పందెం కాసేవారు, మద్యం విక్రయించే వారు కూడా ఈ చట్టాల పరిధిలోకి వస్తారని, వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని వివరించారు.

**నిరంతర నిఘా – ప్రత్యేక బృందాలు**

అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కోడిపందాల నియంత్రణకు జిల్లావ్యాప్తంగా పటిష్టమైన నిఘా ఉంచినట్లు తెలిపారు.

– డ్రోన్ తనిఖీలు: అనుమానిత ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా నిఘా ఉంచి,




బరులను గుర్తించి ధ్వంసం చేస్తున్నాం.

– జాయింట్ టీమ్స్: రెవెన్యూ, పోలీస్, పశుసంవర్ధక శాఖ అధికారులతో మండల స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం.

– **బైండోవర్లు: పాత నేరస్తులపై ముందస్తుగా బైండోవర్ చర్యలు తీసుకుంటున్నాం.**

**సంప్రదాయ క్రీడలే ముద్దు..** హింసాత్మకమైన పందాలకు ప్రజలు దూరంగా ఉండాలని, కుటుంబాలను ఆర్థికంగా దెబ్బతీసే జూదాలను ప్రోత్సహించవద్దని అధికారులు కోరారు. సంక్రాంతిని ఆనందంగా జరుపుకునేలా ప్రభుత్వం తరపున గ్రామాల్లో కబడ్డీ, ముగ్గుల పోటీలు వంటి సంప్రదాయ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోడిపందాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే జిల్లా కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో డీఎస్పీలు మనీష్ దేవరాజ్ పాటిల్, సత్యనారాయణ, శ్రీహరిరాజు, పశుసంవర్ధక శాఖ జేడీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పీడీ డ్వామా ఇంచార్జిగా డిడిఓ కోటేశ్వరరావు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** పోలవరం (రంపచోడవరం) జిల్లా నూతన పీడీ డ్వామా ఇంచార్జిగా డిడిఓ కె.కోటేశ్వరరావు రంపచోడవరం ఏపీడీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని ఎపిఓలు మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు, గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచడానికి కృషి చేస్తానని, ఇందుకు అందరూ సహకరించాలని కోరారు. అడ్డతీగల ఏపీడీ ఎల్ రాంబాబు, ఎపిఓలు వి.సురేష్ కుమార్, సాయిబాబా, చిరంజీవి, రెడ్డిబాబు, సత్యనారాయణ, శ్యాంరాజు శ్రీనివాస్, సి.ఓ. సురేష్, టి.ఎ. వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## అతిసార వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

– డాక్టర్ శుభ శేఖర్ రెడ్డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నగరంలో అతిసార వ్యాధితో చిన్న పిల్లలు బాధపడుతున్నారని వారికి సకాలంలో వైద్య సేవలు అందించడానికి పేరెంట్స్ ప్రత్యేక తీసుకోవలసిన అవసరం ఉందని ధృతి ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ బ్లూ రెయిన్ హాస్పటల్ అధినేత డాక్టర్ శుభ శేఖర్ రెడ్డి అన్నారు. చిన్నపిల్లలకు ఇన్ఫెక్షన్ వల్ల ఈ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని అయినప్పటికీ తగు జాగ్రత్తలను పేరెంట్స్ తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిరోజు కాచిన నీటిని మాత్రమే త్రాగాలని డాక్టర్ శుభ శేఖర్ రెడ్డి కోరారు. సోమవారం స్థానిక దంటు వారి వీధిలో ఉన్న బ్లూ రైన్ హాస్పటల్‌లో డీహైడ్రేషన్ వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు సకాలంలో చికిత్స అందించామని తెలిపారు. ధృతి ఫౌండేషన్ ట్రస్ట్ సహకారంతో చిన్న పిల్లలకు వైద్య సేవ అందించడంతో అందరూ క్షేమంగా ఉన్నారని ఆయన తెలిపారు. నవజాత శిశువుల సంరక్షణకు ధృతి ఫౌండేషన్ ట్రస్ట్ పెద్ద ఎత్తున సహకరిస్తోందని పిల్లలు నివసించే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని లేనియెడల వాటిని తాకిన చేతులను నోట్లో పెట్టుకోవడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉందని దాని ద్వారా కూడా డిహైడ్రేషన్ వ్యాధి సంక్రమిస్తుందని డాక్టర్ శుభ శేఖర్ రెడ్డి చెప్పారు. విపరీతంగా విరోచనాలు అవ్వడం, కడుపునొప్పిగా ఉండడం మరియు వాంతులు చేసుకోవడం లక్షణాలు డిహైడ్రేషన్ వ్యాధిగా గుర్తించడం జరుగుతుందని, అయితే సకాలంలో వైద్య సేవలను పిల్లలకి అందించడం ద్వారా ప్రమాదం నుండి రక్షించవచ్చని డాక్టర్ రెడ్డి వివరించారు. ముఖ్యంగా శానిటైజేషన్ సక్రమంగా గృహాలందు నిర్వహించడం ద్వారా పరిశుభ్ర వాతావరణం కల్పించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. డీహైడ్రేషన్ వ్యాధికి గురైన చిన్నపిల్లల పట్ల భయపడాల్సిన పనిలేదని సొంత వైద్యానికి ప్రయత్నించకుండా వైద్యులను సంప్రదించాల్సి ఒదిగా డాక్టర్ సుభ శేఖర్ రెడ్డి కోరారు. గత వారం రోజులుగా డిహైడ్రేషన్ రోగులు సంఖ్య గుర్తిస్తున్నామని చెప్పారు.

## ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా 'జనతా వారధి'



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ప్రజలు నుండి అర్జీలు స్వీకరించి ఉన్నతాధికారులు దృష్టికి తీసుకొనివెళ్లి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా బీజేపీ జనతా వారధి ఉంటుందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి తెలియజేశారు. బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సూచనలు మేరకు బీజేపీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి ఆధ్వర్యంలో పోలవరం జిల్లా రంపచోడవరం ఐటిడిఎ కార్యాలయం ఎదురుగా జనతా వారధి (మీ సమస్య మా బాధ్యత )అనే కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వప్న కుమారి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నిర్వహిస్తున్న జనతా వారధి కార్యక్రమంలో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ప్రజా సమస్యలను తెలుసుకుంటుందని, ప్రతి సోమవారం ప్రజల విజ్ఞాపనలను ప్రభుత్వం ద్వారా పరిష్కరించే కార్యక్రమం జనతా వారధి ద్వారా జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా బీజేపీ కార్యకర్తలు పనిచేస్తారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిర్వహిస్తున్న జనతా వారధి కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మండలం అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ఏజెన్సీలో మైనింగ్ దోపిడి అరికట్టాలి





– ఐటీడీఏ వద్ద ఆదివాసీలు ఆందోళన

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ మైనింగ్ లు, అక్రమ కట్టడాలపై ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోకపోవడమే కాకుండా, ఆదివాసీ లపై జరుగుతున్న బెదిరింపులు దాడులను ఖండిస్తూ ఐటీడీఏ ఎదుట సోమవారం ఆందోళన చేసారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ గంగవరం మండలం ఓజుబంద తదితర గ్రామాల్లో నల్లరాయి క్వారీ ముసుగులో అక్రమంగా మట్టిని దోచుకుంటున్నారని, ఇప్పటికే ఓజుబంద గ్రామస్తులు నల్లరాయి క్వారీ వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని, వాటిని తక్షణమే మూసివేయాలని పలుమార్లు ఫిర్యాదులు చేసారన్నారు. నల్లరాయి క్వారీ ముసుగులో అక్రమంగా గ్రావెల్ మట్టి తరలిస్తూ మైనింగ్ మాఫియా కోట్లు దండుకుంటుందని ఆయన మండిపడ్డారు. అదేవిధంగా రంపచోడవరం మండలం నర్సాపురం నల్లరాయి క్వారీల వలన నష్టపోతున్న బాధిత ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేస్తుంటే, మైనింగ్ మాఫియా, అధికారులు కొంతమంది బినామీదారులను రెచ్చగొట్టి గిరిజనులు మధ్య గొడవలు పెట్టడం, దాడులు చేయించడం చేస్తున్నారని, ఈ విషయంపై పలుమార్లు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ అధికారులు, పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదన్నారు. వై.రామవరం మండల కేంద్రంలో అక్రమ కట్టడాలను తొలగించాలని ఫిర్యాదు చేసినందుకు అక్రమణదారులు రెవెన్యూ, పోలీసు అధికారులు అండదండలతో ఫిర్యాదు చేసిన బాధితురాలు లండా శారద దేవి అనే మహిళపై విచక్షణారహితంగా దాడి చేసి గాయపరచడం జరిగిందని, దాడి చేసిన వారిపైన, చేయించినవారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే దిరిసినపల్లి గ్రామంలో గత నవంబర్ 24వ తేదీన విచారణ పేరుతో గ్రామాలకు వచ్చిన రంపచోడవరం ఎమ్మార్వో, మైనింగ్ ఏడి పాడేరు ప్రజలను రెచ్చగొట్టి బల్లెం గంగాభవానీ కుటుంబంతో పాటు వారికి అండగా నిలిచిన ఆదివాసీ నాయకులపై దాడి చేసిన ఘటనపై ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్నా పోలీసులు కేసు నమోదు చేయడం లేదని, ఇప్పటికైనా ఐటీడీఏ పిఓ స్పందించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించాలని కోరడం జరిగింది. ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ప్రధానోపాధ్యాయులను, డిప్యూటీ వార్డెన్‌లను వేధిస్తున్న అడ్డతీగల ఏటిడబ్ల్యు కృష్ణమోహన్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. కూనవరం పంచాయతీలో జరిగిన కోట్ల రూపాయల అవినీతిపై సిబిసిఐడి తో విచారణ జరిపించి దోషులను శిక్షించాలని డిమాండ్ చేసారు. ఏజెన్సీలో పీసా నిబంధనలకు విరుద్ధంగా 1/70 చట్టాన్ని ఉల్లంఘించి బినామీ పేర్లతో మైనింగ్ డిపార్ట్మెంట్‌ను, స్థానిక అధికారులను మేనేజ్ చేస్తూ నిర్వహిస్తున్న అక్రమ మైనింగ్‌లపై ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం దీనిపై స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కి అందించడం జరిగింది. వీటిపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని ప్రాజెక్ట్ అధికారి తెలియజేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ సీనియర్ నాయకులు బొరగా గంగరాజు దొర, ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, పీట ప్రసాద్, బల్లెం గంగాభవానీ, లండా శారదా దేవి, కంగల అబ్బాయి దొర, చోడి ఏడుకొండల రావు దొర, కారు అరుణకుమారి, కుంజం లక్ష్మణరావు దొర, సంకురు దొర, దొరబాబు, కృష్ణవేణి, లోవ కుమారి, మైనింగ్ బాధితులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువులు, ఆరువేల నగదును పంపిణీ చేసిన లైన్స్ క్లబ్



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలో రమక్కపేట గ్రామంలో చెందిన నెల రోజులు వ్యవధిలోనే చింతపల్లి శేషారత్నం భర్తను కోడలను కోల్పోయిన ఆ కుటుంబానికి కాకినాడకు చెందిన శ్రీకారం లయన్ క్లబ్ వారు స్వయంకృషి లయన్ క్లబ్ వారి ఆధ్వర్యంలో 6000 నగదు, రెండు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులు కాకినాడ శ్రీకారం లయన్ క్లబ్ అధ్యక్షురాలు కర్రి వినీత రెడ్డి, ఎడ్మిన్ కొడాలి ఉమాదేవి, స్వయంకృషి లయన్ క్లబ్ అధ్యక్షురాలు పట్టా శ్రీరామ ఈశ్వరి, సత్తి సురేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనాల సుదర్శన్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టి మా మండలంలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో కాజులూరి శ్రీరామ్ రెడ్డి, కాజులూరి నేరేళ్ల రెడ్డి, పెనుమల్లు పాపిరెడ్డి, బోడపాటి రాజేష్, తాతపూడి జాన్సన్ పాల్గొన్నారు.

## తునికాకు కార్మికుల పెండింగ్ బోనస్ చెల్లించాలి - సిపిఎం

**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు ఫారెస్ట్ డివిజనల్ పరిధిలో తునికాకు కార్మికులకు గత 2013 నుండి రావలసిన పెండింగ్ తునికాకు బోనస్‌ను తక్షణమే చెల్లించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేసింది.సోమవారం నాడు గూడూరు పంచాయతీ దేవరపల్లి గ్రామంలో జరిగిన తునికాకు కార్మికుల సమావేశం కూర సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు సిసం సురేష్ మాట్లాడుతూ తునికాకు సేకరణ సంబంధించిన కార్మికులకు 2013 నుండి బోనస్ పెండింగ్‌లో ఉందని అన్నారు. ఒక్కొక్క కుటుంబానికి 1.50 నుండి 2 లక్షల వరకు బోనస్ డబ్బులు చెల్లించాల్సి ఉందని, కానీ ఫారెస్ట్ అధికారులు అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కోట్ల రూపాయల డబ్బులు కార్మికులకు చెల్లించకుండా తాత్సారం చేస్తున్నారని అన్నారు. అనేక సందర్భాల్లో బోనస్ చెల్లించాలని అనేక ఆందోళనలు నిర్వహిస్తే గత సంవత్సరం 2021 సంవత్సరం బోనస్ చెల్లించినట్టుగా ఫారెస్ట్ అధికారులు చెప్పారని కానీ అవి కూడా పూర్తి గ్రామాల్లో చెల్లించకుండా ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించారని అన్నారు. ఒక సంవత్సరం బోనస్ చెల్లించి అధికారులు చేతులు దులుపుకోవడం కాకుండా 2013 నుండి 2025 వరకు బోనస్ చెల్లింపుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల



శ్రమకు తగినటువంటి సొమ్మును ఫారెస్ట్ అధికారులు చెల్లించకుండా కాలయాపన చేయడం సరైంది కాదని అన్నారు. మొత్తం బోనస్ చెల్లింపుకు అధికారులు సిద్ధపడకపోతే పోరాటానికి గిరిజనులు అందరూ సిద్ధమవుతారని హెచ్చరించారు. తక్షణమే ఫారెస్ట్ రేంజ్ వైజ్‌గా తునిక కార్మికుల బోనస్ ఎంత పెండింగ్‌లో ఉందో తెలియజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు చింతా రాంబాబు, దేవర పల్లి గ్రామ పటేల్ శంకర్, రామయ్య, రత్తయ్య, గంగరాజు, గంగయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న పురోహితునికి రూ.25 వేలు ఆర్థిక సాయం చేసిన మంత్రి సుభాష్

– పురోహితునిపై దాడిచేసిన వ్యక్తిపై కఠిన చర్యలు
– బాధిత పురోహితునికి అండగా ఉంటానని హామీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం జార్జీపేట గ్రామంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో పురోహితునిగా పనిచేస్తున్న ఇంద్రగంటి సీతారామయ్య శర్మకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించారు. రెండు రోజుల క్రితం పురోహితుడు సీతారామయ్య దేవాలయంలో ఉండగా కొండమూరు శివయ్య అనే వ్యక్తి కొడవలితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన పురోహితుడు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్పందించిన మంత్రి సుభాష్ ఆదివారం ఫోన్ ద్వారా చికిత్స పొందుతున్న పురోహితునితో మాట్లాడి ధైర్యం చెప్పారు. అయన ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పురోహిత బ్రాహ్మణ సమాఖ్య జిల్లా అధ్యక్షులు చెరుకూరి గణేష్ శర్మ, మంత్రి సుభాష్ వ్యక్తిగత సిబ్బంది (పిఆర్‌ఏ) విప్పర్తి మహేష్ ద్వారా రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించి మరోసారి మానవత్వం చాటుకున్నారు మంత్రి వాసంశెట్టి సుభాష్. పురోహితుని కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పి, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రెండు రోజులు క్రితం దేవుని సన్నిధిలో పనిచేస్తున్న పురోహితుడు ఇంద్రగంటి సీతారామయ్య శర్మపై కొండమూరు శివయ్య అనే వ్యక్తి కొడవలితో దాడి చేసి గాయపరచిన సంగతి తెలిసిందే. దేవుని సన్నిధిలో పురోహితునిపై కొడవలితో గాయపరిచటం బాధాకరమని మంత్రి వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే మంత్రి సుభాష్ పురోహితుని కుటుంబాన్ని పరామర్శించటంతో పాటు, రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందించడం పట్ల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పురోహిత బ్రాహ్మణ సమాఖ్య జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి గణేష్ శర్మ కృతజ్ఞతలు తెలిపారు. పేద బ్రాహ్మణులు, పురోహితులు పట్ల మంత్రి సుభాష్ ఔదార్యం గొప్పదని కీర్తించారు. పురోహితులపై దాడికి పాల్పడిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారని, ఈ విషయంలో చట్టం తన పని తాను చేస్తుందని మంత్రి సుభాష్ వ్యాఖ్యానించారు.

## గిరిజన యువతీ యువకులకు ఉచిత కంప్యూటర్ డేటా ఆపరేటర్ శిక్షణ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో చదువుకున్న గిరిజన యువతీ యువకులకు ఉచిత కంప్యూటర్ డేటా ఆపరేటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ సోమవారం తెలిపారు. గిరిజన ప్రాంతంలో ఇంటర్మీడియట్ ఆపై చదువులు చదువుకున్న గిరిజన యువతీ యువకులకు ఉచిత కంప్యూటర్ డేటా ఆపరేటర్ శిక్షణ కొరకు ఆసక్తిగల గిరిజన యువతీ యువకులు నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

18 సంవత్సరాల వయసు నుండి 35 సంవత్సరాల లోపు యువతీ యువకులు దరఖాస్తులు ఈనెల 17వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు కార్యాలయం పని దినములలో ఆసక్తి గలవారు రంపచోడవరం ఐటిడిఏ కార్యాలయంలో నేరుగాగాని, apog.rcv@gmail.com మెయిల్‌లో గాని వారి పూర్తి వివరాలతో పాటు ఫోన్ నెంబర్, ఆధార్ కార్డ్, చదువుకున్న సర్టిఫికెట్లు, నివాస ధ్రువపత్రం, కుల ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ శిక్షణ కార్యక్రమం 21ఫస్ట్ సెంచరీ సాఫ్ట్వేర్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మారేడుమిల్లి యూత్ ట్రైనింగ్ సెంటర్లో ఉచిత భోజన వసతి సదుపాయంతో 15 రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని గిరిజన యువత సద్వినియోగం చేసుకొని, ఉగ్యోగ, ఉపాధి పొందాలని విజ్ఞప్తి చేసారు.

# శబ్ద కాలుష్యంపై పోలీస్ ఉక్కుపాదం - లోడ్ సైలెన్సర్ల వాడకంపై కఠిన ఆంక్షలు





**- కాకినాడ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు**
**- నిబంధనలు అతిక్రమిస్తే భారీ జరిమానాలు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా శాంతికి విఘాతం కలిగిస్తూ, అధిక శబ్దంతో రోడ్లపై తిరిగే వాహనాలపై కాకినాడ జిల్లా పోలీసులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, అక్రమంగా మార్పులు చేసిన సైలెన్సర్లను తొలగించేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు.

**ప్రజా సౌకర్యార్థమే ఈ నిర్ణయం:**సాధారణంగా ద్విచక్ర వాహనాలకు కంపెనీలు అమర్చే సైలెన్సర్లు నిర్దేశిత శబ్దపరిమితిని కలిగిఉంటాయి. అయితే, కొంతమంది వాహన దారులు ఉద్దేశపూర్వకంగా ఆ సైలెన్సర్లను తొలగించి, 'లోడ్ సైలెన్సర్లు' అమర్చుతున్నారు. దీనివల్ల వెలువడే భారీ శబ్దం సామాన్య ప్రజలను ఉలిక్కిపడేలా చేస్తోంది.

**ప్రత్యేక డ్రైవ్ ముఖ్యాంశాలు:**

**తనిఖీలు మరియుస్వాధీనం:**రహదారులపై తనిఖీలు చేపట్టిన పోలీసులు, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సైలెన్సర్లను గుర్తించి వాటిని వాహనాల నుండి తొలగిస్తున్నారు.

**కేసుల నమోదు:** అక్రమ మార్పులు చేసిన వాహనదారులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, భారీ జరిమానాలు విధిస్తున్నారు.

**హెచ్చరిక:** భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీస్ శాఖ స్పష్టం చేసింది.

**సమాజంపై ప్రభావం:**ఈ లోడ్ సైలెన్సర్ల వల్ల కలిగే దుష్ప్రభావాలపై పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు:

**ఆరోగ్య సమస్యలు:** ఆకస్మిక శబ్దాల వల్ల వృద్ధులు, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**ఏకాగ్రత దెబ్బతినడం:** పాఠశాలలు, ఆసుపత్రుల వద్ద ఈ శబ్దాలు విద్యార్థులకు, రోగులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నాయి.

**రహదారి భద్రత:** అధిక శబ్దం వల్ల ఇతర వాహనదారుల దృష్టి మళ్ళి ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది.

**ఎస్పీ విజ్ఞప్తి:** వాహనదారులు తమ వాహనాల్లో ఎటువంటి అక్రమ మార్పులు చేయకూడదని, తయారీదారు నిర్దేశించిన ప్రమాణాలనే పాటించాలని జిల్లా ఎస్పీ కోరారు. ముఖ్యంగా యువత ఇటువంటి క్రేజీ మార్పుల వైపు వెళ్లకుండా చట్టాలను గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై 'జీరో టోలరెన్స్' విధానాన్ని అవలంబిస్తామని వారు స్పష్టం చేశారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి పోలీసులకు సహకరించాలని, శబ్ద కాలుష్య రహిత కాకినాడ జిల్లా కోసం తోడ్పడాలని అధికారులు కోరుతున్నారు.

# మేరీ పంచాయత్ - మేరీ దారోహర్ వర్చువల్ శిక్షణా కార్యక్రమం

**- పాల్గొన్న సెక్రటరీలు**

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయం నందు సోమవారం మేరీ పంచాయత్ - మేరీ దారోహర్ పై వర్చువల్ శిక్షణా కార్యక్రమం ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో మండలంలోని గ్రేడ్-1 నుండి గ్రేడ్-6 వరకు గల పంచాయతీ సెక్రటరీలందరూ పాల్గొన్నారు. మండలంలో ఉన్న గ్రామాల వారసత్వ సంపద వివరములు, ఆయా గ్రామాలకు ఉన్న పేర్లు ఎలా వచ్చినవి. ఆయా గ్రామాలలో ఉన్న ఆచార వ్యవహారములు, కట్టుబాట్లు, జాతరలు, పండుగలు మొదలగు వాటి వివరాలు ఈ నెల 26వ తేదిన ఆయా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి గ్రామ ప్రజల ఆమోదంతో ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ నందు తీర్మానాలు, ఫోటోలు అప్‌లోడ్ చేయాలని శిక్షణా కార్యక్రమంలో తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.వి.శేఖర్‌రెడ్డి, మండల జి.ఎస్.డబ్ల్యూ.ఎస్. అధికారి



వై.శ్రీహరి, పంచాయతీ సెక్రటరీలు నక్కా సత్యనారాయణమూర్తి, శ్రీనివాసరావు, ఎండి.షావలి, ఫణికుమార్, బి.వి.వి.రమణ, ఈశ్వరరావు, తేజ, జానీఖాన్, పలువురు సెక్రటరీలు పాల్గొన్నారు.

# వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలో వివేకనంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని రాజమండ్రి సంజీవని బ్లడ్ బ్యాంక్ ద్వారా ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి,కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాత,చిన్నశంకర్లపూడి మాజీ సర్పంచ్ ఏపూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ వివేకానంద సేవా సమితి సభ్యులు చేస్తున్న సేవలు అమోఘమని, ఇంకా మారుమూల గ్రామాలలో రక్తదానం చేయడం వల్ల మనుషులు పాడైపోతారని అపోహ నమ్మవద్దని రక్త దానం చేయడం వల్ల శరీరంలో కొత్త రక్తం ఏర్పడుతుందన్నారు. అనంతరం వివేకానంద సేవా సమితి సభ్యుడు పెండ్యాల రాజు మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి అంటే యూత్ డేగా పిలవడం జరుగుతుందని,మా సేవా సమితి అనేక సేవా కార్యక్రమాలను చేయడం జరుగుతుందని,రక్తదాన శిబిరాలు చాలాసార్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 30 మంది రక్తం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ రవికుమార్ వర్మ,కూటమి నాయకులు జ్యోతుల పెదబాబు, బస్స ప్రసాద్, పెంటకోట మోహన్,మైరాల కనకారావు,గంగిరెడ్ల మణికంఠ, తోట గోపాలకృష్ణ, వివేకానంద సేవాసమితి సభ్యులు శివప్రసాద్, సారా శీను, పెండ్యాల రాజు,వెంకటరమణ, హెచ్ఎం కన్నబాబు, తదితర కూటమి నాయకులు,సేవా సమితి,సంజీవిని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సభ్యులు పాల్గొన్నారు.

## కోడి పందాలు, గుండాట నిర్వహిస్తే కఠిన చర్యలు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఎంతటి వారికైనా శాఖాపరమైన చర్యలు తప్పవని రంపచోడవరం ఎస్ఐ వెంకటరావు సోమవారం హెచ్చరించారు. ఏజెన్సీ గ్రామాలలో కోడి పందాలు, గుండాటలు, అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని రంపచోడవరం ఎస్ఐ వెంకటరావు పేర్కొన్నారు. పోలవరం జిల్లా రంపచోడవరం మండలంలో కోడి పందాలు, గుండాటలు, అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హైకోర్టు ఉత్తర్వులు మేరకు ఎవరైనా ఆడినా, వాటిని ప్రోత్సహించినా సంక్రాంతి పండగకు కోడి పందేలు నిర్వహిస్తే జంతుహింస నిరోధక చట్టం 1960, ఎపి జూద నిరోధక చట్టం - 1974 కింద చర్యలు తీసుకోవాలని జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలను హైకోర్టు ఆదేశించిందని తెలిపారు. ఈ మేరకు పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు మండలంలో కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకొని, పోలీస్ కేసులు నమోదు చేస్తామని రంపచోడవరం ఎస్సై వెంకటరావు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా దాడులు నిర్వహించడం జరుగుతుందన్నారు. సంక్రాంతి పండగలు మూడు రోజులు మండలంలో ప్రతి ఒక్కరు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ఎవరైనా నిర్వహిస్తే 94409 00762 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**- ఎస్సై మౌనిక**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణ, మండల పరిధిలో కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పెద్దాపురం ఎస్సై వి.మౌనిక అన్నారు. దీనిలో భాగంగా మండలంలోని గ్రామాలలో పలు చోట్ల హెచ్చరిక ఫ్లెక్సీలు ఆమె ఏర్పాటు చేశారు. సాంప్రదాయబద్ధంగా సంక్రాంతి జరుపుకోవాలని, కోడిపందాలు, గుండాట, పేకాట తదితర జూదాలు నిషేధించడం జరిగిందని, ఇప్పటికే పోలీస్ సిబ్బంది పట్టణ, మండల పరిధిలోని గ్రామాలలో కోడి పందాలు నిర్వహించే బరులు, ప్రదేశాలలో హెచ్చరిక ఫ్లెక్సీలు పెట్టడం జరిగిందని, ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా ఎవరైనా కోడి పందాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎస్సై వి.మౌనిక పేర్కొన్నారు. పలు కోడి పందాల బరులను పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ట్రాక్టర్ల సహాయంతో ధ్వంసం చేయం జరిగింది.

## ప్రభుత్వ సేవలలో కీలక పాత్ర పోషిస్తున్న క్లాస్-4 ఉద్యోగులు

**- ఆర్డీఓ శ్రీరమణి**



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ సేవలలో కీలక పాత్ర పోషిస్తున్న క్లాస్-4 ఉద్యోగుల సేవలు అభినందనీయమని పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి పేర్కొన్నారు. రెవెన్యూ డివిజన్ పరిధిలోని విధులు నిర్వహస్తున్న క్లాస్-4 ఉద్యోగులందరికి యూనిఫామ్‌లను సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ డిటి మరియు ఎపిఆర్ఎస్ఎడివిజన్అధ్యక్షులు ఎం.వి.భాను కుమార్, ఎపిఆర్ఎస్ఎ డివిజన్ సెక్రటరీ ఎం.విజయ్‌కుమార్,క్లాస్-4 ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హామీలను మించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

- మహిళల అభ్యున్నతికి కూటమి సర్కార్ పెద్దపీట
- మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిరీషాదేవి
- పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఏదైతే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం హామీలు ఇవ్వడం జరిగిందో వాటిని మించి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అన్నారు. సోమవారం రాజవొమ్మంగి భారత్ గ్యాస్ ఏజెన్సీ పాయింట్ వద్ద ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 ఉచిత గ్యాస్ కనెక్షన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే శిరీష దేవిఅన్నారు. జీపీసీమ్ సొసైటీ భారత్ గ్యాస్ ఏజెన్సీ - రాజవొమ్మంగి బ్రాంచ్ ఆధ్వర్యంలో డివిజనల్ మేనేజర్ ఎమ్. విజయలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్యే కు ముందుగాగిరిజన సహకార సంస్థ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కట్టెలు పొయ్యితో మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నా రన్నారు. వీటితో పొగ ద్వారా ఆరోగ్యాలు పాడైపోయే అవకాశాలు ఉన్నందున పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ మహిళా గ్యాస్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. దానిలో భాగంగా ఇప్పటి వరకూ గ్యాస్ కనెక్షన్లు పొందని మహిళలను గుర్తించి ఉచితంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగా కూటమి ప్రభుత్వం ఇప్పటికే మహిళలకు ఉచిత గ్యాస్ పథకం అందించినట్లు తెలిపారు. ఏదైతే హామీలు ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిందో అంతకంటే ఎక్కువే పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సంక్రాంతి కానుకగా ఈ పథకంలో మహిళలకు లబ్ది చేకూర్చినట్లు స్పష్టం చేశారు. దీనిలో భాగంగా అడ్డతీగల సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలకు 238 మంది లబ్ధిదారులకు ఉజ్వల యోజన పథకంలో గ్యాస్ కనెక్షన్లు మంజూరు అయినట్లు తెలిపారు. అడ్డతీగల-69, రాజవొమ్మంగి -155, గంగవరం-1, మరియు వై.రామ వరం- 11 మంది లబ్ధిదారులకు మంజూరు అయినట్లు పేర్కొన్నారు. ఆయా లబ్ధిదారులకు ఉచితంగా సిలిండర్, రెగ్యులేటర్, స్టవ్, రబ్బరు ట్యూబ్, గ్యాస్ పుస్తకం అందజేశారు. కూటమి ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారునికి రూ :4552/-ల ఖర్చు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఎమ్మెల్యే చేతులు మీదుగా పంపిణీ చేశారు. గ్యాస్ సరఫరా, గ్యాస్ కనెక్షన్లు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిబ్బంది చూడాలని సూచించారు. కార్యక్రమంలో గొల్లపూడి పెద్దిరాజు, లోతా లక్ష్మణరావు, గట్టి మాణిక్యం, నల్లా సత్తిబాబు, ముప్పన సావిత్రి, జనసేన మూర్తి, జెట్టి మధు, ముప్పన మోహన్, పెడిరెడ్ల సత్తిబాబు, ఎంపీడీఓ లోకుల యాదగిరీశ్వరరావు, జీసీసీ మేనేజర్ గౌరమ్మ, అకౌంటెంట్ మాతయమ్మ, బుచ్చిరాజు, రవికుమార్, రెవెన్యూ సిబ్బంది,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీర దృఢత్వాన్ని పెంచుతాయి

- క్రీడాకారులకు క్రీడా దుస్తులకు 20వేల రూపాయలు ఆర్థిక సాయం
- దివ్యాంగులకు క్రీడా వీల్ చైర్స్ అందించిన ఎమ్మెల్యే గోరంట్ల



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీర దృఢత్వాన్ని పెంచుతాయని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ధవళేశ్వరం గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ దివ్యాంగ బాస్కెట్ బాల్ అసోసియేషన్ వారి యొక్క దివ్యాంగుల బృందం క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో బెంగళూరుకు చెందిన హెచ్.సి.ఎల్ సంస్థ వారికి 15 క్రీడా వీల్ చైర్ లను మంజూరు చేయడం జరిగింది. సోమవారం ఉదయం రాజవోలు గ్రామంలో హై స్కూల్ వద్ద గల బాస్కెట్ బాల్ గ్రౌండ్ నందు దివ్యాంగ క్రీడాకారులకు ఎమ్మెల్యే గోరంట్ల చేతుల మీదుగా వీల్ చైర్స్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ అంగవైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదని పట్టుదలతో కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చు అని కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అందిస్తుందని వాటితో పాటు ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావడం అభినందనీయమన్నారు. బెంగళూరుకు చెందిన హెచ్.సి.ఎల్ సంస్థ వారు ఒక వీల్ చైర్ 45000 విలువ ఉంటుందని అలాంటివి 15 మంది క్రీడాకారులకు సుమారు 7 లక్షల రూపాయల విలువ చేసే వీల్ చైర్లు అందించారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బాస్కెట్ బాల్ టీం సభ్యులందరికీ క్రీడా దుస్తులు నిమిత్తం వారికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, నిమ్మలపూడి రామకృష్ణ, వల్లూరు చెంచురాజు, వాసిరెడ్డి బాబీ, వల్లూరు శ్రీరామ్ చౌదరి, బండి గోపాలకృష్ణ, గాలి వెంకటేశ్వరరావు, చాపల వెంకటరావు, దివ్యాంగుల అసోసియేషన్ ప్రెసిడెంట్ కుమ్మరి తాతాజీ, ప్రవీణ్, ఎంపీడీవో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, ఎం.ఈ.ఓ తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా అర్జీల స్వీకరణ




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలు, అలాగే రెవెన్యూ క్లినిక్‌లో అందిన అర్జీలను సంబంధిత అధికారులు శ్రద్ధతో స్వీకరించి, నిర్ణీత గడువులో పరిష్కార మార్గం చూపడంలో పూర్తి బాధ్యత వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో ౹ా+=ూ మరియు రెవెన్యూ క్లినిక్‌లను రెండు వేదికల ద్వారా నిర్వహించి అర్జీలను స్వీకరించడం జరిగింది. కలెక్టరేట్‌లో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌లో మొత్తం 129 దరఖాస్తులు అందగా, వీటిలో హక్కుల రికార్డుకు సంబంధించి 50, రీ-సర్వేలో ఫిర్యాదులు 26, 22(ూ) నుండి తొలగింపు అభ్యర్థనలు 10, రీసర్వే, భూసేకరణపై ఫిర్యాదులు చెరో 9, ఇతరాలు, ఆక్రమణలు చెరో 6, నమోదు సేవలు 3, ఖీ రేఖలు (సరిహద్దు సమస్యలు) 2, అలాగే భూసేకరణ సమస్యలు, ఇనామ్స్, లంక భూముల సమస్యలు, రెవెన్యూ అధికారులపై ఫిర్యాదులు, వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చడం (ఒకేసారి పరిష్కారం), ప్రభుత్వ భూముల సరిహద్దుల నిర్ధారణ, +ూబొా/మీసేవా (ఆదాయం) ఫిర్యాదులు ఒక్కొక్కటి చొప్పున ఉన్నట్లు అధికారులు తెలిపారు. సోమవారం నిర్వహించిన౹ా+=ూ కార్యక్రమంలో మొత్తం 227 అర్జీలు స్వీకరించగా, వాటిలో శాఖల వారీగా పరిశీలిస్తే రెవెన్యూ - రెవెన్యూ క్లినిక్‌కు 129, పంచాయత్ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి 44, హెూమ్ శాఖ 20, మహిళలు, పిల్లలు, వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్ల శాఖ, వ్యవసాయం మరియు సహకారం, రవాణా, రోడ్లు మరియు భవనాలు, పర్యావరణం, అటవీ, శాస్త్ర మరియు సాంకేతికత శాఖలకు, ఫైనాన్స్, పశుసంవర్ధక--పాడి పరిశ్రమ అభివృద్ధి--మత్స్య శాఖ, పరిశ్రమలు మరియు వాణిజ్యం, ఆరోగ్యం, వైద్యం మరియు కుటుంబ సంక్షేమం తదితర శాఖలకు చెందిన 34 అర్జీలు అందినట్లు వెల్లడించారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం



**చింతూరు, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ యువజన దినోత్సవం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువతకు మార్గ నిర్దేశకుడు, భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలలో చాటిన గొప్ప మేధావి స్వామి వివేకానందుడు అన్నారు. 'కెరటం నాకు ఆదర్శం...లేచి పడుతున్నందుకు కాదు...పడినా తిరిగి లేస్తున్నందుకు', 'ప్రయత్నం చేసి ఓడిపోగానీ....ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు', 'లక్ష్యం కోసం అలుపెరుగక శ్రమిస్తుంటే...నేడు కాకపోయినా రేపైనా విజయం సాధ్యమవుతుంది' లాంటి వివేకానందుని బోధనలు నేటి యువతకు ఆచరణీయమన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంటుందని, తమ విలువైన జీవితాన్ని నాశనం చేసే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణ, అవగాహన, సామాజిక బాధ్యతతో కూడిన యువతే బలమైన సమాజాన్ని నిర్మిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.వెంకట్రావు, డాక్టర్ వై.పద్మ, డాక్టర్ కె.శకుంతల, జి.హారతి, ఎస్.అప్పనమ్మ, కె.శైలజ, ఎం.నాగ మోహన్ రావు, జి.సాయికుమార్, ఆర్.మౌనిక, బి.శ్రీనివాస రావు, ఎన్.ఆనంద్, కె.లక్ష్మి ప్రసన్న, ఆర్.కిరణ్మయి, కె.కీర్తి, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 5 అర్జీలు




**పెద్దాపురం,మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ కె.శ్రీరమణి ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 5 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు తెలిపారు.ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఏఓ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ దైవకుమార్, డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైథిలి, హౌసింగ్ ఏఇ రవిశంకర్, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి - పేదల పాలిట ఆపన్నహస్తం

- రంపచోడవరం ఎమ్మెల్యే
- అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురికి రూ. 80000 చెక్కులు అందజేత



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** సీఎం సహాయ నిధి పేదల పాలిట ఆసన్న హస్తమని,ప్రజాసంక్షేమమేప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న మూడు కుటుంబాలకు సీఎం సహాయ నిధి నుండిరూ 80000 చెక్కులు అందజేశారు. తోకల పాపారత్నం రూ 23,889, కుడుముల బుజ్జిబాబు రూ 33,795, ఈకా అమ్ములు రూ 26,084 అందజేశారు. స్థానిక నాయకులతో కలిపి ఆమె ఈ చెక్కులను అందజేశారు.

# బధిర విద్యార్థుల కేరింతలతో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



– బధిర విద్యార్థులకు సంక్రాంతి కానుకగా 50వేల రూపాయలు అందించిన ఎమ్మెల్యే గోరంట్ల
– పలుకు సంస్థ నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల, ఎమ్మెల్సీ వీర్రాజు

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** స్థానిక స్వరాజ్య నగర్ సంకల్పమ్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలుకు బధిరుల ఆశ్రమ పాఠశాల స్థాపించి 15 వ వార్షికోత్సవము మరియు సంక్రాంతి సంబరాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యమహేంద్రవరం రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు హాజరయ్యారు. వారితోపాటు ది.ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ముందుగా సంకల్పమ్ సర్వీస్ ఆర్గనైజేషన్ పలుకు ఆశ్రమం పాఠశాల యాజమాన్యానికి 15వ వార్షికోత్సవ మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. నేను నా జీవితంలో చాలా మంది స్వచ్ఛంద సంస్థలకు హాజరైనను కానీ ఈ పలుకు నిర్వాహకులు ఒక చక్కని ప్రణాళికతో ప్రతి అంశాన్ని కూడా క్రమశిక్షణతో ముందుకు తీసుకెళ్తూ పిల్లల భవిష్యత్తుకు కృషి చేస్తుంటారని, అందుకే రాజ మహేంద్రవరంలో ఎన్ని స్వచ్ఛంద సంస్థలు ఉన్నప్పటికీ ఈ సంస్థ ప్రముఖ సంస్థగా గుర్తింపు తెచ్చుకుందని, వీరికి ఎప్పుడు ఏ సాయం కావాలన్నా నేను ముందుంటానని ఇటువంటి సంస్థలను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరు బాధ్యత అని, సంక్రాంతి సందర్భంగా బధిర విద్యార్థులకు నేను కూడా 50 వేల రూపాయలు విరాళంగా ఇస్తానని ప్రకటించారు. ప్రతి ఒక్కరు కూడా సంస్థను ప్రోత్సహించాలని ఈ సంస్థ మరింత మంచి పనులు చేయాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పందిరి అప్పారావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, ఆత్రేయపురం గ్రామ సర్పంచ్ శ్రీమతి గెద్దం సుధా, రొంపిచర్ల ఆంటోనీ, ఆళ్ల ఆనందరావు, పేరూరు గంగాధర్, అక్కని ఆనంద్ బాబు, ఎడ్ల రమేష్, ఒంటెద్దు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

– రాజమహేంద్రవరం ఆర్డీవో ఆర్.కృష్ణ నాయక్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని రాజమహేంద్రవరం ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన డివిజన్ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అందజేసిన పీజీఆర్ఎస్ అర్జీలతో పాటు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో అందిన వినతులను ఆర్డీవో స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన, సమగ్ర పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని, అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించి, క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యే సమస్యలకు అక్కడికక్కడే పరిష్కార మార్గాలు చూపాలని, అర్జీలు మళ్లీ రీఓపెన్ అయ్యే పరిస్థితి రాకుండా చూడాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో 2 దరఖాస్తులు, రెవెన్యూ క్లినిక్ ద్వారా 3 దరఖాస్తులు, మొత్తం 5 అర్జీలు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు : ఎమ్మార్వో




– కోడికి కత్తి కడితే నేరం : ఎస్సై

**అనపర్తి, మేజర్ న్యూస్ :** సంక్రాంతి సంబరాలు పురస్కరించుకుని మండలంలోని ప్రజలు పేకాట, గుండాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల తహసిల్దార్ అనిల్ శర్మ అన్నారు. సోమవారం ఎమ్మార్వో ఆఫీస్‌లో ఎమ్మార్వో, ఎండిఓ, ఎస్సై సంయుక్తముగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో అనిల్ శర్మ మాట్లాడుతూ ఈ ప్రాంతం వారు గాని, ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారు గానీ ఎవ్వరు అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించరాదని, ఇందుపై ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని పంచాయతీ రాజ్ శాఖ, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తముగా పనిచేస్తుందని, ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎస్సై శ్రీను నాయక్ మాట్లాడుతూ కోడికి కత్తి కట్టి కోడిపందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, హైకోర్టు ఆదేశాల ప్రకారము ఎవరైనా కోడిపందాలు నిర్వహిస్తే వారిపై కేసులో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఎండిఓ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సంక్రాంతి సంబరాలను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, ఆనందంగా జరుపుకోవాలని పండుగ పేరుతో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించరాదని అన్నారు. ఒకపక్క సాంఘిక కార్యక్రమాలు నిర్వహించవద్దని అధికారులు మైకుల ద్వారాను, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తూనే ఉన్నారు. మరో పక్క గ్రామ గ్రామాన కోడి పందాల బరులు రెడీ అవుతూనే ఉన్నాయి. ఈ వ్యవహారంపై ప్రజలు వింత, వింతగా మాట్లాడుకుంటున్నారు. కోడి పందాల నిలుపుదల సాధ్యమేనా అని ప్రజలనుకుంటున్నారు.

# గోదాదేవి కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

– నిత్య అన్నదాన పథకానికి విరాళం





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో నిర్వహించే గోదాదేవి కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు లు అన్నారు. కోరిన కోర్కెలు తీరతాయన్న నమ్మకంతో గోదాదేవి కళ్యాణం చేయించుకుంటారని, ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు పాల్గొంటారని, దానికి తగ్గట్టుగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిత్య అన్నదాన పథకానికి రాజమహేంద్రవరానికి చెందిన అప్పికొండ అన్నపూర్ణ చి.ప్రవళిక వారి కుటుంబ సభ్యులు రూ.30,116లు విరాళంగా అందించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. సూపరింటెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

# కూనవరం ఉదయభాస్కర్ కాలనీ వాసులకు దుప్పట్లు పంపిణీ చేసిన చింతూరు ఏఎస్పి



**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం పంచాయతీ పరిధిలోని ఉదయభాస్కర్ కాలనీవాసుల యోగక్షేమాలు తెలుసుకొని చింతూరు ఏ ఎస్ పి బొడ్డు హేమంత్ దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కోలవరం ఎస్సైతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. కోడిపందాలపై కూనవరం పోలీసుల మెరుపు దాడి కూనవరం మండలం పెద్దారకుడు గ్రామ పంచాయితీ పరిధిలోని భగవాన్ పురం శివారు గ్రామంలో కోడిపందాలు నిర్వహిస్తుండగా ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో మెరుపు దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలియజేశారు.

# ముక్కామల గ్రంథాలయంలో స్వామి వివేకానంద జయంతి



**పెరవలి, మేజర్ న్యూస్ :** ముక్కామల గ్రామంలో శ్రీ ఇనపకోళ్ల రాఘవరావు మెమోరియల్ శాఖా గ్రంథాలయంలో జనవరి 12వ తేదీ సోమవారం శ్రీ స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ కమిటీ ఉపాధ్యక్షులు రిటైర్డ్ లైబ్రేరియన్ సలాది వీర వెంకట సూర్యనారాయణ మాట్లాడుతూ స్వామి వివేకానందుని ఆశయాలను ఆదర్శంగా తీసుకొని నైతిక విలువలు క్రమశిక్షణ సేవాభావంతో ముందుకు సాగుతూ దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించి దేశ అభివృద్ధికి మార్గదర్శకులుగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ స్వామి వివేకానంద విదేశాలలో భారతదేశం యొక్క గొప్పతనం గురించి చేసినటువంటిఆధ్యాత్మిక ప్రసంగాలను భారతదేశ యువతపై ఆయన చూపించిన ప్రభావము ఈ సందర్భంగా తెలియజేస్తూ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రంధాలయాధికారి ఎం వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది.

# కార్మికుల కళ్లల్లో సంక్రాంతి వెలుగులు

# ఎమ్మెల్యే కొండబాబు 'పెద్దమనసు'

**- పోర్టు బిడ్డల ఇంట పండుగ సంబరం..**
**- 2500 మందికి పైగా కార్మికులకు బోనస్ పంపిణీ**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** చెమటోడ్చి పనిచేసే పోర్టు కార్మికుల కష్టానికి గౌరవం దక్కింది. సంక్రాంతి పండుగ వేళ వారి ఇళ్లలో కాంతులు నింపేలా కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు అండగా నిలిచారు. సోమవారం కాకినాడలోని హెచ్ఎంఎస్ కార్యాలయంలోనూ, ఎమ్మెల్యే స్వగృహంలోనూ జరిగిన కార్యక్రమాల్లో వేలాది మంది కార్మికులకు ఆయన స్వయంగా సంక్రాంతి బోనస్‌లను అందజేశారు.

**కార్మికులే నా కుటుంబం..** ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ.. "కాకినాడపోర్టుపై ఆధారపడి జీవించే ప్రతికార్మిక కుటుంబం పండుగను ఆనందంగా జరుపుకోవాలన్నదే నాతపన.ఆ బాధ్యతతోనే ప్రతి సంవత్సరం ఈ బోనస్ అందజేస్తున్నాను" అని భావోద్వేగంగా పేర్కొన్నారు.

అందరికీ అండగా...

ఏ ఒక్క కార్మికుడు పండుగకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్యే భారీగా బోనస్ ప్రకటించి అందరికి పేరుపేరునా అందించారు.

- హెచ్ఎంఎస్ యూనియన్

1500 మంది కార్మికులకు గానూ కళాశీలకు రూ.7,000; సరంగలకు రూ.10,500 చొప్పున పంపిణీ చేశారు.

- లక్ష్మీ డిపోటర్ యూనియన్

517 మందికి ఒక్కొక్కరికి రూ.10,000 అందజేశారు.

- వినాయక డిపోటర్ యూనియన్

365 మందికి రూ.5,000 చొప్పున పంపిణీ చేశారు.

- టగ్గింగ్ బోట్ వర్కర్స్

192 మందికి రూ.8,000 చొప్పున నగదు అందజేశారు.

ఈ కార్యక్రమంలో పినపోతు రాము, జీవరత్నం, పట్టా ధనలక్ష్మి, పాలెపు రాజు, ఒలేటి పాండురంగడు, బలసాడి శ్రీను, ఆదం సతీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే చూపినఈఔదార్యంతోపోర్టు కార్మికులందరూ హర్షం వ్యక్తంచేస్తూ ఎమ్మెల్యే కొండబాబు పెద్దమనస్సుకు ధన్యవాదాలు తెలిపారు.

# పిఠాపురంలో.. పవన్ కళ్యాణ్ ఆశయం నెరవేరుతుందా...?

**- పవన్ కళ్యాణ్ చెప్పిన సాంప్రదాయ సంక్రాంతిని పాటిస్తారా...?**
**- హైకోర్టు ఉత్తర్వులను అధికారులు అమలు చేస్తారా...?**
**- పిఠాపురంలో భారీ సెట్టింగులతో సిద్ధమవుతున్న కోడిపందాల బరులు**
**- ప్రధాన బరిలో గుండాట బోర్డు ఏ 5లక్షలు**
**- పవన్ కళ్యాణ్ చెప్పిందేమిటి...? పిఠాపురంలో జరుగుతున్నది ఏంటి...?**



**పిఠాపురం,మేజర్‌న్యూస్:** పిఠాపురంలో...పవన్‌కళ్యాణ్ ఆశయం నెరవేరుతుందా...?పవన్‌కళ్యాణ్ చెప్పినసాంప్రదాయ సంక్రాంతిని పాటిస్తారా...? పవన్ కళ్యాణ్ చెప్పిందేమిటి... పిఠాపురంలో జరుగుతున్నది ఏంటి...? హైకోర్టు ఉత్తర్వులను అధికారులు అమలు చేస్తారా...? పిఠాపురంలో భారీ సెట్టింగులతో సిద్ధమవుతున్న కోడిపందాల బరులు, ప్రధాన బరిలో ఒక్క గుండాట బోర్@5లక్షలు..ఇవన్నీ కేవలం ప్రశ్నలనుకుంటే పొరపాటే...! ఇవన్నీ ప్రశ్నలు కాదు, అనేక ప్రశ్నలకు సమాధానాలు, ప్రస్తుతం జరుగుతున్న క్షేత్రస్థాయి పనులకు తార్కాణాలు. పిఠాపురంలో జరిగిన ముందస్తు సంక్రాంతి సంబరాల వేడుకలకు హాజరైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్..అక్కడజరిగినబహిరంగసభలో మాట్లాడు తూ... సంక్రాంతి అంటే మన సంస్కృతి, సాంప్రదాయమని, సాంప్రదాయ బద్ధంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జరిగే కోడిపందాలు, గుండాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాల్లో... లక్షలు, కోట్లు చేతులు మారాయి అన్న నానుడి పోవాలని, అది పిఠాపురం నుంచి మొదలు కావాలని పిలుపునిచ్చారు. కానీ ప్రస్తుతం పిఠాపురం నియోజవర్గంలో కోడిపందాలు, గుండాట లు భారీ ఎత్తున నిర్వహించేందుకు సిద్ధమవుతున్న వేదికలు (బరులు) చూస్తుంటే... పవన్ కళ్యాణ్ ఆశయం నెరవేరుతుందా...? అన్న ప్రశ్న తలెత్తక మానదు. పవన్ కళ్యాణ్ ఏ పిలుపునిచ్చినా... ఆయన అభిమానులు తూచా తప్పకుండా పాటిస్తూ ఉంటారు. కానీ ఎందుకనో... ఈ విషయంలో మాత్రం పవన్ కళ్యాణ్ మాటకు, పిలుపుకు విలువ లేకుండా పోతుందేమోనన్న అనుమానం, ఆవేదన కలగక మానదు. ఎందుకంటే... భారీ ఎత్తున కోడిపందాలు,గుండాట జూదం నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో చక చక జరిగిపోతున్న ఏర్పాట్లే ఇందుకు నిదర్శనం.

**-ఒక్క గుండాట బోర్డు ఏ 5 లక్షలు...!**

పిఠాపురంలో జరిగే ఒక ప్రధాన కోడిపందాల బరిలో ఒక్క గుండాట బోర్డు సుమారు ఐదు లక్షల పలికినట్టుగా తెలుస్తుంది. ఇటువంటి బోర్డులు ఆ ఒక్క బరిలోనే ఎనిమిది వరకు ఉంటాయని సమాచారం. పిఠాపురం నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 25 నుండి 30 వరకు బరులు సిద్ధమవుతున్నాయని సమాచారం. అంటే... ఏ స్థాయిలో జూద క్రీడ నిర్వహణకు సిద్ధమవుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ ఒక్క సంఘటనా చాలు... కోడిపందాల్లో లక్షలు, కోట్లు చేతులు మారాయి అన్న నానుడి పోవాలని, అది పిఠాపురం నుంచి మొదలు కావాలి అన్న పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు నెరవేరుతాయో.. లేదో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఎప్పుడూ ఇటువంటివి జరగలేదా అని చాలామంది ప్రశ్నించవచ్చు. కానీ అప్పటి నాయకులకు, ఇప్పుడున్న నిబద్ధత కలిగిన నాయకునికి, మార్పు కోరుకునే నాయకునికి తేడా ఉందన్నది గ్రహించాలి.

**-పోలీసులు హెచ్చరిస్తున్నా...**

సాధారణంగా... ప్రతి సంక్రాంతికి ముందు పోలీసులు హెచ్చరికలు జారీ చేయడం, ఎటువంటి కోడిపందాలు, గుండాట, జూదం వంటివి నిర్వహించరాదని భారీ ఎత్తున ప్రచారం చేయడం, పోలీసుల హెచ్చరికలను సైతం పట్టించుకోకుండా... గత ఏడాది కంటే ఈ ఏడాది అంటూ భారీ స్థాయిలో జోధా క్రీడలు నిర్వహించడం సర్వసాధారణంగా మారింది.

కానీ ఇప్పుడు పిఠాపురానికి ఒక ప్రత్యేకత ఉంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా ఉన్న పిఠాపురంలో.. ఒక బహిరంగ వేదికపై ఒక స్థాయి కలిగిన వ్యక్తి ఇచ్చిన మాట నెరవేర్చాల్సిన బాధ్యత పోలీసులు మరియు అధికారులపై కూడా ఉంటుందన్నది గ్రహించాలి. ఎప్పుడు జరిగినట్టుగానే వదిలేస్తే... ఆ మాటకు విలువ ఏముంటుంది అన్న వాదనలు వినిపిస్తున్నాయి. పోలీస్ మరియు రెవిన్యూ అధికారులు ఈ విషయాన్ని గ్రహించి ఆదిలోనే అడ్డుకట్ట వేయాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

**-హైకోర్టు ఉత్తర్వులు అమలు అవుతాయా...**

సంక్రాంతి పండగకు కోడి పందేలు నిర్వహిస్తే జంతుహింస నిరోధక చట్టం 1960, ఏపి జూద నిరోధక చట్టం-1974 కింద చర్యలు తీసుకోవాలని జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలను హైకోర్టు ఆదేశించింది. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో కోడి పందేలు నిర్వహించే నేపథ్యంలో... ఆ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, చట్టాల ఉల్లంఘనలు జరిగితే వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని అధికారులను హెచ్చరించింది. కింది స్థాయి అధికారులు చట్టాలను అమలు చేయకపోతే వారిపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలంది.

తనిఖీలకు ఎస్ఐ స్థాయికి తగ్గని పోలీసు అధికారి, తహశీల్దార్, భారత జంతు సంక్షేమ బోర్డు ప్రతినిధి లేదా జంతు సంరక్షణ కోసం పనిచేసే ఎన్జీవో ప్రతినిధులకు కమిటీలో చోటు కల్పించాలంది. కమిటీ తనిఖీలుచేసి ఉన్నతాధికారులకుసహకరించాలని హైకోర్టు ఆదేశించింది.మరి ఈ చట్టాలను, ఈ ఉత్తర్వులను అధికారులు అమలు చేస్తారా...? లేదా అన్నది వేచి చూడాలి.

## సంప్రదాయ పండుగ సంక్రాంతి - ఎమ్మెల్యే జ్యోతుల



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ఆంధ్రులకు సంప్రదాయ పండుగే సంక్రాంతి పండుగని అటువంటి పండగ వాతావరణం ఆంధ్ర రాష్ట్రంలోని పెద్ద పండగ జగ్గంపేటలోనే సంతరించుకుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. సోమవారం స్థానిక పాత పోలీసు స్టేషన్ వద్ద నియోజకవర్గ స్థాయి సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సంబరాల్లో వివిధ రకాల ఆంధ్రా పిండి వంటలు చేసి స్టాల్స్ ను ఐసిడిఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముగ్గులు వేసి అందంగా అలంకరించారు. అలాగే వివిధ కళాకారులచే సాంప్రదాయ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ సంక్రాంతిని జాతీయ పండుగగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, టిడిపి నాయకులు ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, పాండ్రంకి రాంబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కోడిపందాలు జూదాలపై అవగాహన సదస్సు

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెరవలి తాసిల్దార్ కే.నిరంజన్**



**పెరవలి,మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగను ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని జూదాలు కోడిపందాలు పేకాటలకు దూరంగా ఉండాలని ముగ్గుల పోటీలు ఆటలు పోటీలతో ఇంటికి వచ్చిన అతిథులతో సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని పెరవలి తాసిల్దార్ కే.నిరంజన్ అన్నారు. జనవరి 12వ తేదీ సోమవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఉసులుమర్రు సచివాలయంలో జూదాలు కోడిపందాలకు వ్యతిరేకంగా గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగకు జూదాలు గుండాట పేకాటలపై కఠిన చర్యలు తీసుకుంటామని వాటికి దూరంగా ఉండాలని ఆయన అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామస్తులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ వీరమల్ల దుర్గ, పంచాయతీ కార్యదర్శి హర్ష, వీఆర్వో రవికుమార్, కూటమి నాయకులు నాయకులు తుల చినబాబు, వీరమల్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెండెం దొరబాబు జన్మదిన వేడుకలు...

**- వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం నియోజవర్గ మాజీ శాసనసభ్యులు పెండెం దొరబాబు జన్మదిన సందర్భంగా పెండెం యూత్ ఆధ్వర్యంలో... స్థానిక పెండెం దొరబాబు నివాసం నందు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కటింగ్ చేశారు. వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. వెంకటేశ్వర స్వామి, కుక్కుటేశ్వర స్వామి, దత్తాత్రేయ స్వామి వారి ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ తమ నాయకుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బాలిపల్లి రాంబాబు, శ్రీ పాద వల్లభ దేవస్థానం మాజీ చైర్మన్ రెడ్డెం జనార్ధన్, గవర్నమెంట్ హాస్పిటల్ మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ బొజ్జ దొరబాబు, జనసేన నాయకులు బండి రవి, కొత్తపల్లి బుజ్జి, బి. ఎన్ రాజు, మొగలి రవి, దానం లాజర్ బాబు, చల్ల లక్ష్మీ, తోలేటి శిరీష, కుక్కల నాగమణి, భాను, పిల్ల రమ్య జ్యోతి, కర్రి దుర్గాప్రసాద్, నడిగట్ల చింతర్రావు, చెల్లు బోయిన సతీష్, నియోజవర్గ జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.